# ఉష్ణమండల వ్యాధులు

1. శరీర విధులన్నీ సక్రమంగా జరిగే స్థితి?

జ. ఆరోగ్యం

2. సక్రమంగా పనిచేసే శరీర విధులను తాత్కాలికంగా గానీ, శాశ్వతంగా గానీ కల్లోల పరిచే స్థితి?

జ. వ్యాధి

3. వ్యాధి జనక జీవులు శరీరంలోకి ప్రవేశించినది మొదలు వ్యక్తి అస్వస్థతకు గురయ్యే వరకు ఉన్న అన్ని దశలను కలిపి ఏమంటారు?

జ. వ్యాధి పద్ధతి

4. వ్యాధి పద్ధతిలోని దశలు?

జ. 1.వ్యాధి సంక్రమణ 2.పొదిగేకాలం 3.వ్యక్తమయ్యే దశ 4.అంత్యదశ

5. వ్యాధి జనక జీవి శరీరంలోకి ప్రవేశించడాన్ని ఏమంటారు?

జ. వ్యాధి సంక్రమణ

6. వ్యాధి జనక జీవి సంక్రమణకు ముందుండే ఆవాసాన్ని ఏమంటారు?

జ. సంక్రామక కారక ఆవాసం

7. వ్యాధి జనక జీవులు అధిక సంఖ్యలో ఉంటూ ఏ అస్వస్థత కలుగ జేయకుండా ఉండే ఆశ్రయ జీవులను ఏమంటారు?

జ. వాహక జీవులు

8. ప్లేగు వ్యాధి కలిగించే బాక్టీరియాలకు వాహక జీవులు?

జ. ఎలుకలు

9. ఎల్లో జ్వరానికి వాహక జీవులు?

జ. కోతులు

10. హెపటైటిస్‌కు వాహక జీవులు?

జ. మానవుడు

SAKSHI

11. రోగకారక ఆశ్రయం నుంచి అతిధేయి దగ్గరకు రవాణా చేసే పద్ధతిని ఏమంటారు?

జ. వ్యాధి వ్యాప్తి

12. ప్రత్యక్షంగా వ్యాధిని కలిగించే జీవులు?

జ. వాహక జీవులు

13. సూక్ష్మ బిందువుల ద్వారా సంక్రమణ చెందే వ్యాధులు?

జ. గవద బిళ్లలు, ఫ్లూ జ్వరం, ఆటలమ్మ, జలుబు, కోరింత దగ్గు, క్షయ

14. ప్రత్యక్ష తాకిడి వల్ల వ్యాప్తి చెందే వ్యాధులు?

జ. ఎయిడ్స్, చర్మ వ్యాధులు

15. గాలి వల్ల వ్యాప్తి చెందే వ్యాధులు?

జ. క్షయ, ఫ్లూ జ్వరం, ఆటలమ్మ, తట్టు, న్యూమోనియా

16. బ్రిటన్‌లో రోగకారక క్రిములతో కలుషితమైన మేత తినడం వల్ల పశువుల్లో వచ్చిన వ్యాధి?

జ. మేడ్-కౌ (Mad-cow)

17. వ్యాధి జనక క్రిమి శరీరంలో ప్రవేశించినప్పటి నుంచి, అస్వస్థత కల్గించేంత వరకు ఉన్న కాలం?

జ. పొదిగే కాలం

18. ఆటలమ్మ, తట్టు, గవద బిళ్లలు వంటి వ్యాధులకు పొదిగే కాలం?

జ. 10 రోజుల నుంచి 3 వారాలు

19. అతి నిద్రా జాడ్యం పొదిగే కాలం?

జ. 20 నుంచి 30 సంవత్సరాలు

20. పొదిగే కాలం తర్వాత వ్యాధి లక్షణాలు కన్పించే దశను ఏమంటారు?

జ. వ్యక్తమయ్యే దశ

21. వ్యాధి పద్ధతి తాత్కాలికంగా గానీ, శాశ్వతంగా గానీ ఆగిపోవడాన్ని ఏమంటారు?

జ. వ్యాధి అంత్యదశ

22. వ్యాధి తగ్గిన వెంటనే రోగి మామూలు ఆరోగ్యస్థితికి రావడానికి పట్టే కాలవ్యవధిని ఏమంటారు?

జ. పునరారోగ్య ప్రాప్తి వ్యవధి

23. రక్తంలో, కణజాలంలో పసుపు రంగు బిలిరూబిన్ అనే వర్ణద్రవం చేరడం వల్ల కలిగే వ్యాధి?

జ. కామెర్లు

24. కాలేయంలో వయస్సు అయిపోయిన లేదా పాడైపోయిన ఎర్ర రక్తకణాలు నాశనమైనప్పుడు ఏర్పడే వర్ణద్రవం?

జ. బిలిరూబిన్

25. హెపటైటిస్ వైరస్ కాలేయ కణాలను పాడు చేయడం వల్ల కలిగే వ్యాధి?

జ. కామెర్లు

26. ఏ వ్యాధిలో చర్మం, మూత్రం రంగు పచ్చగా ఉంటుంది?

జ. కామెర్లు

27. గవద బిళ్లలు వ్యాధిని కలుగజేసే వైరస్?

జ. మిక్సోవైరస్ పరోటైడిస్

28. గవద బిళ్లల వ్యాధి ఎక్కువగా ఏ వయసు పిల్లల్లో వస్తుంది?

జ. 5 –15 సంవత్సరాలు

29. గవద బిళ్లల వ్యాధి సాధారణంగా ఎన్ని రోజులుంటుంది?

జ. 18 రోజులు

30. పెరోటిడ్ గ్రంధి వాపు వల్ల కలిగే వ్యాధి?

జ. గవద బిళ్లలు

31. తట్టు వ్యాధికి మరో పేరు?

జ. రూబెల్లా

32. రూబెల్లా అంటే?

జ. ఎర్రటి మచ్చలు

33. తట్టు వ్యాధి గురించి మొదట వర్ణించిన వారు?

జ. అబుబాకర్

34. తట్టు వ్యాధిని కలుగజేసే వైరస్?

జ. పారామిక్సో వైరస్

35. జ్వరం, దగ్గు, శరీరంపై దద్దుర్లు ఏ వ్యాధి లక్షణాలు?

జ. తట్టు

36. తట్టు వ్యాధి ఏ వయసు పిల్లలకు సోకుతుంది?

జ. 6 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలకు

37. తట్టు వ్యాధి ఎలా వ్యాప్తి చెందుతుంది?

జ. తుంపర

38. తట్టు వ్యాధి పొదిగే కాలం?

జ. 10 నుంచి 14 రోజులు

39. మెదడు వాపు వ్యాధిని కలుగజేసే వైరస్?

జ. ఆర్బోవైరస్

40. మెదడు వాపు వ్యాధి దేని ద్వారా వ్యాప్తి చెందుతుంది?

జ. క్యూలెక్స్ దోమ

41. ఆర్బో వైరస్‌కు ప్రధాన సకశేరుక అతిథేయిలు ?

జ. పందులు, పశువులు, కోళ్లు

42. మెదడు వాపు వ్యాధి పొదిగే కాలం?

జ. 5 నుంచి 15 రోజులు

43. బోదకాలు వ్యాధిని కలుగజేసే నెమటోడ్‌లు?

జ. వుకరేరియా బోన్‌క్రాఫ్ట్, వుకరేరియా మలయ్

44. బోద రోగము కలుగజేసే క్రిములు ఎక్కడ జీవిస్తాయి?

జ. శోసరస గ్రంధులు, శోసరస నాళాలు

45. బోద రోగం కారక జీవి వుకరేరియా డింభకాలను ఏమంటారు?

జ. మైక్రో ఫైలేరియా

46. బోద వ్యాధి పొదిగే కాలం?

జ. 5 నుంచి 18 నెలలు

47. బోదవ్యాధి క్రిములు శోసరస నాళాలను అడ్డుకోవడం వల్ల అక్కడి కణజాలాలు పెద్దవై ఆ శరీర భాగం(కాలు, చేయి) ఉబ్బడాన్నేమంటారు?

జ. బోదరోగం

48. బోద వ్యాధి చికిత్సకు వాడే మందు?

జ. డై ఇథైల్ కార్బమజైన్

49. చెడ్డగాలి వల్ల ఏ వ్యాధి వస్తుందని నమ్మకం?

జ. మలేరియా

50. 1880వ సంవత్సరంలో మలేరియా పరాన్న జీవిని కనుగొన్న శాస్త్రవేత్త?

జ. చెర్లెస్ లావరిన్

51. 1894వ సంవత్సరంలో దోమలు మలేరియాను వ్యాప్తి చేస్తాయని భావించిన శాస్త్రవేత్త?

జ. పాట్రిక్ మాన్సన్

52. 1897వ సంవత్సరంలో దోమలు మలేరియాను వ్యాప్తి చేస్తాయని నిరూపించిన శాస్త్రవేత్త?

జ. సర్ రోనాల్డ్ రాస్

53. మలేరియా వ్యాధిని కలుగజేసే ప్రోటోజోవన్ పరాన్నజీవి?

జ. ప్లాస్మోడియం

54. మలేరియా పరాన్నజీవి జీవిత చరిత్రలో ప్రధాన అతిధ్యేయి?

జ. ఎనాఫిలస్ దోమ

55. మలేరియా పరన్నాజీవి జీవిత చరిత్రలో ద్వితీయ అతిధ్యేయి?

జ. మానవుడు

56. మలేరియా పరాన్నజీవి దోమలో గడిపే జీవిత వలయాన్ని ఏమంటారు?

జ. లైంగిక వలయం

57. మలేరియా పరాన్నజీవి మానవుడిలో గడిపే జీవిత చక్రాన్ని ఏమంటారు?

జ. అలైంగిక వలయం

58. మానవుడిలో జరిగే మలేరియా పరాన్నజీవి జీవిత చక్రంలో కాలేయంలో జరిగే మార్పుల వలయం?

జ. ప్రీ-ఎరిత్రోసైటిక్ వలయం

59. ప్రీ ఎరిత్రోసైటిక్ వలయం దశలు?

జ. స్పోరోజాయిట్ → క్రిప్టోషైజాంట్ → క్రిప్టోమీరోజాయిట్

60. మానవుడిలో జరిగే పరాన్నజీవి జీవిత చక్రంలో ఎర్ర రక్తకణంలో జరిగే మార్పుల వలయం?

జ. ఎరిత్రోసైటిక్ వలయం

61. ఎరిత్రో సైటిక్ వలయంలోని దశలు?

జ. క్రిప్టోమీరోజాయిట్ → షైజాంట్ → మీరోజాయిట్ → గామిటోసైట్‌లు

62. మలేరియా వ్యాధి నివారణకు వాడే ఔషధం?

జ. క్వినైన్

63. దోమకాటు ద్వారా మలేరియా పరాన్నజీవి మానవ రక్తంలోకి చేరినప్పుడు ఉండే దశ ?

జ. స్పోరోజాయిట్ దశ

64. ప్రతి షైజాంట్ వరుస విభజనలు చెంది వేటిని ఉత్పత్తి చేస్తాయి?

జ. మీరోజాయిట్‌లను

65. చలత్సిద్ధ బీజాలు ఎక్కడ నివాసం ఏర్పరచుకుంటాయి?

జ. దోమ లాలాజల గ్రంథుల్లో

66. చిన్న పిల్లల్లో దేనికి సంబంధించిన మలేరియా వస్తుంది?

జ. మెదడుకు సంబంధించిన

## చర్మ వ్యాధులు

1. శరీరానికి బయటి పొర, రక్షక కవచం?

జ. చర్మం

2. మానవుడి ఏ అవయవానికి గజ్జి సోకుతుంది?

జ. చర్మం

3. గజ్జిని కలుగజేసే జీవి ?

జ. ఇచ్‌మైట్

4. ఇచ్‌మైట్ శాస్త్రీయనామం?

జ. సార్కోప్టిస్ స్కాబిస్

5. సార్కోప్టిస్ స్కాబిస్ ఏ వర్గానికి చెందింది?

జ. ఆర్థ్రోపొడ

6. ఆర్థ్రోపొడ అంటే?

జ. ఖండీ భవనం కలిగిన కాళ్లు ఉన్న జీవులు

7. ఆడ ఇచ్‌మైట్ పరిమాణం?

జ. 400 మైక్రాన్‌లు

8. ఆడ ఇచ్‌మైట్ ఏ ఆకారంలో చర్మంలో బొరియలు ఏర్పరుస్తుంది?

జ. 'యస్' ఆకారంలో

9. 'యస్' ఆకారంలో ఉండే బొరియను ఏమంటారు?

జ. మోల్టింగ్ పాకెట్

10. ప్రతిరోజు ఆడమైట్ పెట్టే గుడ్ల సంఖ్య?

జ. 2 నుంచి 3

11. ఇచ్‌మైట్ లార్వా ఎన్నిసార్లు నిర్మోచనం జరుపుతుంది?

జ. 3 సార్లు

12. స్కేబిస్ వ్యాధి చర్మంలో ఏ భాగానికి సోకుతుంది?

జ. వేళ్ల మధ్య, చర్మం మీద, మణికట్టు, ఉదరం మీద

13. చిన్న పిల్లల్లో స్కేబిస్ ఏ భాగాలకు సోకుతుంది?

జ. అరిచేతులు, కాళ్ల మడమలు

14. స్కాబిస్‌లో మైట్స్ ఏర్పరచిన బొరియల్లో వేరే క్రిములు చేరి ఇతర చర్మ వ్యాధులు కలిగించడం?

జ. ద్వితీయ సంక్రమణం

15. చర్మంలో బొరియలు ఏర్పరచడం ఏ వ్యాధి ముఖ్య లక్షణం?

జ. గజ్జి

16. స్కేబిస్ వ్యాధికి వాడే ఔషధాలు?

జ. సల్ఫర్ లేపనాలు

17. ఎలర్జీ వల్ల కలిగే మరో చర్మ వ్యాధి?

జ. దురద

18. చర్మంలోకి విష పదార్థాలు ప్రవేశిస్తే ఏమవుతుంది?

జ. దురద(అలర్జీ) కలుగుతుంది

19. ఇచ్‌మైట్ లార్వాకు ఉండే కాళ్లు?

జ. 4

20. ఇచ్‌మైట్ ప్రౌఢజీవికి ఉండే కాళ్లు?

జ. 6

21. వాతావరణంలో మార్పులు, కలుషితమైన నీటిలో స్నానం చేయడం వల్ల కలిగే చర్మ వ్యాధి?

జ. దురదలు లేక ప్రూరైటస్

22. నియాసిన్ విటమిన్ లోపం వల్ల కలిగే చర్మ వ్యాధి?

జ. పెల్లాగ్రా

23. చర్మంలో ఉండే తైలగ్రంథి నాళాల్లో బాక్టీరియాలు చేరి, చర్మం మీద పొక్కులు ఏర్పడటం?

జ. ఏక్ని లేక మొటిమలు

24. గజ్జి ఏ కీటకం వల్ల కలుగుతుంది?

జ. ఎకారస్

25. తామర దేని వల్ల ఏర్పడుతుంది?

జ. ఫంగస్

26. శిలీంద్రాల వల్ల కలిగే చర్మ వ్యాధి?

జ. సోరియాసిస్

## అంధత్వం-నివారణ

1. పరిసరాల్లోని వస్తువులను గ్రహించడంలో అద్భుతమైన యంత్ర రచన ఉన్న జ్ఞానేంద్రియం?

జ. కన్ను

2. సాధారణ దృష్టికి అవసరమైన విటమిన్?

జ. విటమిన్-ఎ

3. సాధారణ దృష్టికి అవసరమైన వర్ణకాలు?

జ. రొడాప్సిన్, ఐడాప్సిన్

4. విటమిన్-ఎ లోపం వల్ల కలిగే వ్యాధి?

జ. అంధత్వం

5. తక్కువ వెలుతురు, రాత్రి వస్తువులను చూడలేక పోవడం ఏ వ్యాధి లక్షణం?

జ. రేచీకటి

6. కంటిలోని అశ్రు గ్రంథులు అశ్రువులను ఉత్పత్తి చేయకపోవడం వల్ల కంటిపొర పొడిగా అవడమే?

జ. జీరాప్తాల్మియా

7. మన దేశంలో పిల్లల్లో అంధత్వం కలగడానికి ముఖ్య కారణం?

జ. శుక్లపటలం పగిలిపోవడం

8. పాఠశాలల్లో చదివే పిల్లలకు ఎన్ని నెలలకొకసారి విటమిన్-ఎ ఇస్తారు?

జ. ఆరునెలలకు

9. ఎంతశాతం పిల్లలు ప్రొటీన్ శక్తి పోషక లోపంతో బాధపడుతున్నారు?

జ. 44

10. తీవ్ర పోషకాహార లోపంతో ఎంత మంది బాధపడుతున్నారు?

జ. 9

11. మనదేశంలో ఎంతమంది పిల్లలు విటమిన్-ఎ లోపంతో బాధపడుతున్నారు?

జ. 7 మిలియన్‌లు

12. విటమిన్-ఎ లభించే పదార్థాలు?

జ. పాలు, గుడ్లు, నెయ్యి, చేప కాలేయ నూనె, ఎర్ర గుమ్మడికాయ, ములక్కాడలు, మామిడిపండ్లు, పాలకూర, తోటకూర, మెంతికూర, క్యారెట్, బొప్పాయి

13. 6 నెలలకొకసారి ఎంత మోతాదులో విటమిన్-ఎ ఇస్తే పిల్లలను లోపం నుంచి కాపాడవచ్చు?

జ. 60,000 మైక్రోగ్రాములు

14. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడ ఉంది?

జ. హైదరాబాద్

15. అంధత్వానికి మూల కారణం?

జ. విటమిన్-ఎ లోపం

16. అధిక మోతాదులో విటమిన్-ఎ ఇచ్చి పిల్లల్లో రేచీకటి రాకుండా చేసే కార్యక్రమాన్ని చేపట్టిన సంస్థ?

జ. జాతీయ పోషకాహార సంస్థ

# ఆరోగ్య సేవా సంస్థలు

1. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ ముఖ్య ఉద్దేశం?

జ. పట్టణ, గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిస్థితి మెరుగు పరచడం

2. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ప్రధాన భాగం?

జ. వైద్యశాలలు

3. మనదేశంలో ఉన్న ఆస్పత్రులు?

జ. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు

4. ప్రభుత్వ ఆస్పత్రికి సంబంధించిన ఆరోగ్య సంరక్షణ సంస్థలు?

జ. గ్రామీణ ఆరోగ్య సంరక్షణ సంస్థలు, పట్టణ ఆరోగ్య సంరక్షణ సంస్థలు

5. గ్రామీణ ఆరోగ్య సంరక్షణ సంస్థలోని వైద్యశాలలు?

జ. గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలు, స్థానిక దాయీలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామీణ ఆస్పత్రులు, ఉపకేంద్ర హాస్పిటల్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సాముదాయక ఆరోగ్య కేంద్రాలు

6. తీరిక సమయంలో చుట్టు పక్కల ఉండే ప్రజలకు సాంఘిక సేవ చేసే వ్యక్తి?

జ. గ్రామీణ ఆరోగ్య కార్యకర్త

7. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులకు కాన్పులు చేసే వారు?

జ. దాయీలు లేదా నాటు మంత్రసానులు

8. అంగన్‌వాడీ అంటే?

జ. ఓ ప్రాంగణం

9. ఎంత మంది జనాభాకు ఓ అంగన్‌వాడీ కార్యకర్తను నియమిస్తారు?

జ. 1000 మంది

10. అనియత పాఠశాల పూర్వ విద్య ఎవరి విధి?

జ. అంగన్ వాడీ కార్యకర్త

11. ఎంత మంది జనాభాకు ఓ ఉపకేంద్ర ఆస్పత్రి ఉంటుంది?

జ. 3000 నుంచి 5000

12. ప్రతి ఉపకేంద్ర ఆస్పత్రిలో ఎంతమంది ఆరోగ్య కార్యకర్తలుంటారు?

జ. ఓ మగ, ఓ ఆడ కార్యకర్త

SAKSHI

13. 100 గ్రామాల్లో ఉండే ఎంత మంది జనాభాకు ఓ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉంటుంది?
జ. 1,00,000

14. ప్రతి సాముదాయక ఆరోగ్య కేంద్రం ఎంతమంది అవసరాలు చూస్తుంది?
జ. లక్ష మంది

15. ప్రతి సాముదాయక ఆరోగ్య కేంద్రంలో రోగులకు ఎన్ని పడకలుంటాయి?
జ. 30

16. ఇటు ప్రజలకు, అటు ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు సంధాన కర్తలు?
జ. గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలు

17. సమగ్ర శిశు అభివృద్ధి పథకం కింద ఎవరిని నియమిస్తారు?
జ. అంగన్‌వాడీ కార్యకర్త

18. స్వచ్ఛందంగా వైద్య సేవలు అందించే సేవా సంస్థ?
జ. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ

19. గ్రామాల్లో వ్యాధి నిరోధక శక్తి కలిగించే కార్యక్రమాలను చేపట్టేది?
జ. అంగన్‌వాడీ కార్యకర్త

# జీవన నైపుణ్యాలు

## HIV/AIDS

1. HIV అంటే?
జ. **Human immuno deficiency virus**

2. HIV ఏ కుటుంబానికి చెందింది?
జ. రిట్రోవిరిడే

3. HIV ఏ తరగతికి చెందిన RNA వైరస్?
జ. లెంటివైరస్

4. 1983లో వైరస్ ఉనికిని కనుగొన్న శాస్త్రవేత్త?
జ. ల్యూక్ మ్యాంటగ్నాయర్

5. 1984లో వైరస్ ఉనికిని కనుగొన్న అమెరికా శాస్త్రవేత్త?
జ. రాబర్ట్ గాలో

6. AIDS అంటే?

జ. ఏక్వయిర్డ్ ఇమ్యూనో డెఫిషియన్సీ సిండ్రోమ్

7. HIV సంక్రమణ వల్ల కలిగే ఫలితం?

జ. AIDS

8. ప్రపంచంలో HIV సోకిన వారిలో మొదటి స్థానంలో ఉన్న దేశం?

జ. దక్షిణాఫ్రికా

9. HIV ఇన్‌ఫెక్షన్‌లో మన దేశ స్థానం?

జ. ద్వితీయ స్థానం

10. మనదేశంలో మొదటిసారిగా HIV సోకిన వ్యక్తిని ఎప్పుడు గుర్తించారు?

జ. 1986 ఏప్రిల్ (చెన్నై)

11. మొదటి సారిగా AIDS సోకిన వ్యక్తిని ఎప్పుడు గుర్తించారు?

జ. 1986 మే (చెన్నై)

12. HIV పరిమాణం?

జ. 120 నానోమీటరు ($10^{-9}$)

13. HIV ఆకారం?

జ. ఐకోసా హెడ్రల్

14. HIV లో ఉండే ఎంజైమ్‌లు ?

జ. రివర్స్ ట్రాన్స్ క్రిప్టేజ్, ఇంటిగ్రేస్, ప్రొటియేస్

15. HIV ప్రత్యేకతకు కారణమైన ఎంజైమ్?

జ. రివర్స్ ట్రాన్స్ కిప్టేజ్

16. రక్తంలో వైరస్‌లు ఉన్నప్పటికి ప్రతి రక్షకాలు కనిపించని దశ?

జ. విండో పీరియడ్

17. HIV మానవ శరీరంలోని ఏ ద్రవాల్లో జీవించగలుగుతుంది?

జ. రక్తం, వీర్యం, యోని ద్రవాలు, తల్లిపాలు

18. మానవ శరీరం బయట HIV ఎంతకాలం జీవిస్తుంది?

జ. 15 – 30 సెకన్లు

SAKSHI

19. HIV ఉనికిని గుర్తించే రక్త పరీక్షలు?

జ. ఎలీసా పరీక్ష, వెస్టన్ బ్లాట్ పరీక్ష, పీసీఆర్ పరీక్ష

20. ELISA అంటే?

జ. Enzyme Linked Immuno Sorbent Assay

21. PCR అంటే?

జ. Polimerase Chain Reaction

22. STD అంటే?

జ. Sexceally Transmitted Disease

## జీవన నైపుణ్యాలు

23. సరైన విధంగా ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవడం ఏ నైపుణ్యం?

జ. సరైన నిర్ణయాన్ని తీసుకునే నైపుణ్యం

24. స్నేహితులతో ఆరోగ్యకర సంబంధాలు ఏర్పరచుకోవడం ఏ నైపుణ్యం?

జ. వ్యవహరించే నైపుణ్యం

25. అభిప్రాయాలను, భయాలను, సందేహాలను నిర్భయంగా వ్యక్తపరచడం ఏ నైపుణ్యం?

జ. సంభాషణ నైపుణ్యం

26. పరిస్థితులకు అనుగుణంగా ప్రవర్తించడం ఏ నైపుణ్యం?

జ. సమస్యలను అధిగమించే నైపుణ్యం

27. స్త్రీలు పురుషుల పట్ల, పురుషులు స్త్రీల పట్ల సరియైన అవగాహనతో మెలగడం ఏ నైపుణ్యం?

జ. మమతానుబంధాలను పెంచుకునే నైపుణ్యం